

దంతాలపల్లి : రామానుజపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ ఉమ



నెల్లికుదురులో..



గూడూరు : ఏపూర్ గ్రామంలో..

# ముమ్మరంగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థన
- కారు గుర్తుకే ఓటెయ్యాలని వినతి
- పార్టీ అభ్యర్థులు రెడ్యానాయక్, శంకర్‌నాయక్‌ను గెలిపించాలని విజ్ఞప్తి

గూడూరు, నవంబర్ 28 : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కార్యకర్తలు, నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో నాయకులు బీ భరత్‌కుమార్‌రెడ్డి, ఖాసీం, వీ వెంకటకృష్ణారెడ్డి, ముక్కా లక్ష్మణ్‌రావు, ఆరె వీరన్న, నూకల సురేందర్, వేణుమాధవ్ రెడ్డి, కోడి రవి, ఏదునూరి వెంకన్న, చీదురు వెంకన్న, కఠారిసింగ్, రామన్ననాయక్, మన్మోహన్‌రెడ్డి, ఆకుల రమేష్, కట్ల విష్ణు, కిషన్, బాలు, మధ్యా, మోహన్‌రెడ్డి, ఎల్లయ్య, నవీన్, ప్రవీణ్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

### శంకర్ నాయక్‌ను గెలిపించాలి

నెల్లికుదురు : మానుకోట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండల కో-ఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ నాయక్‌ను ఆశీర్వదించి మూడోసారి గెలిపించి మానుకోటలో గులాబీ జెండాను ఎగరవేద్దామన్నారు. మరోసారి బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రజర్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి సాయం చేయలేదు..

**డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

మరిపెడ, నవంబర్ 28 : డోర్నకల్ ఎన్నికల బరిలో నిలిచేందుకు తనకు తొలిసారిగా అనాటి కాంగ్రెస్ పెద్దలు గాదె వెంకటరెడ్డి సహకారంతో మర్రి చెన్నారెడ్డి, రెండోసారి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు టికెట్‌లు ఇప్పించారని ఎమ్మెల్యే రెడ్యానాయక్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ నాయకులు తనకు టికెట్ ఇప్పించినట్లు పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి తనకు వ్యతిరేకంగా పని చేశారన్నారు. తన ఓటమికి సమావేశాలు పెట్టినట్లు సంచలన ఆరోపణ చేశారు. తనకు శాసనసభ ఎన్నికల టికెట్ ప్రకటించగానే ఢిల్లీలో సురేందర్ రెడ్డి ఆశీస్సుల కోసం వెళ్తే ఈసడించారని వెల్లడించారు. రెండోసారి ఎన్నికల్లో 26వేల మెజార్టీతో గెలిచినట్లు తెలిపారు. తనను పెంచి పోషించినట్లు ఎంపీ సురేందర్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. లంబాడీ జాతికి చెందిన తనను నియోజకవర్గ ప్రజలు గుండెల్లో పెట్టి చూసుకున్నారన్నారు.

## ఝాన్సీరెడ్డి దంపతులకు ఈసీ నోటీసులు

తొర్రూరు, నవంబర్ 28 : పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి అత్తమామలు ఝాన్సీరెడ్డి, రాజేందర్‌రెడ్డి దంపతులకు తొర్రూరులో మంగళవారం రాత్రి పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నోటీసులు జారీ చేశారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు మంగళవారం సాయంత్రం 5గంటల వరకు ఎన్నికల ప్రచారం ముగిసింది. ఆ తర్వాత నియోజకవర్గంలో స్థానికేతరులు, ఓటర్లు కానివారు ఎలాంటి ప్రచారాలు చేయరాదని, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకూడదన్న నిబంధనల ఆధారంగా ఈ నోటీసులు ఇచ్చారు. ఝాన్సీరెడ్డి దంపతులకు ఇక్కడ ఓటు హక్కు లేకపోవడంతో ఎన్నికల నియమావళి ప్రకారం నియోజకవర్గంలో ఉండకూడదని పేర్కొంటూ డీఎస్పీ వెంకటేశ్వర్‌బాబు నేతృత్వంలో పోలీసులు యశస్విని నివాసానికి వెళ్లి అందించారు. కాగా నోటీసులు తీసుకోబోమని పోలీసులతో ఝాన్సీరెడ్డి వాగ్వాదానికి దిగారు. రాజకీయం ఆరోపణలు చేయడంతో విషయం కాస్తా జఠిలంగా మారింది. బీఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ వాళ్లు చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతూ భారత రాజ్యాంగం, చట్టాలపై కనీస అవగాహన లేని వ్యక్తులు ఓటమి భయంతోనే ఎలక్షన్ కమిషన్ నిబంధనలను సైతం ధిక్కరిస్తూ రాజకీయంగా లబ్ధిపొందాలని ఆరోపణలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఝాన్సీరెడ్డి ఆరోపణలను అర్థం చేసుకోవాలని కోరారు.



డోర్నకల్ : రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో అంబరీష

## పీహెచ్‌సీల తనిఖీ

డోర్నకల్, నవంబర్ 28: డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో అంబరీష మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా ప్రతి మహిళకు 8 రకాల వ్యాధులను గుర్తిస్తారని తెలిపారు. డయాగ్నస్టిక్స్ క్యాన్సర్ స్క్రీనింగ్, మూత్రనాళాల ఇన్ఫెక్షన్లు, పీసీవోడీ కుటుంబ నియంత్రణ తదితర సమస్యలు, మెనోపాజ్, లైగింక వ్యాధులు, శరీర బరువు, మహిళలకు సరైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకు సమగ్ర మహిళా ఆరోగ్య పథకం రూపొందించినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, మందులు కూడా అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ దవాఖానల సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డీపీఎం రుక్ముద్దీన్, డాక్టర్ కనకదుర్గ పాల్గొన్నారు.

### బలపాల పీహెచ్‌సీలో..

కురవి : మండలంలోని బలపాల పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో అంబరీష బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, టార్గెట్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. గర్భిణులకు మెరుగైన సేవలందించాలని, అసంక్రమిత వ్యాధులపై సర్వే నిర్వహించాలన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, హెచ్ఈవో సత్యనారాయణ, కృష్ణకుమార్, పీహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

# ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశాం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక**

మహబూబాబాద్, నవంబర్ 28 : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం కేంద్ర ఎన్నికల అధికారులు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబాబాద్ ఐడీవోసీలోని కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటింగ్ స్లిప్పుల పంపిణీ, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టామని నివేదించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీమ్స్ పర్యటిస్తున్నాయని, ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో వినియోగించే వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ నివేదిస్తూ మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి ప్రచారాన్ని నిలిపి వేయించామని వివరించారు. నిఘా పెంచామని, నిత్యం పర్యవేక్షిస్తూ పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీసీలో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్, తహసీల్దార్ పవన్‌కుమార్, సిబ్బంది రంజిత్ పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

బయ్యారం, నవంబర్ 28 : బాలల హక్కుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహిళా సాధికారత జిల్లా కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నల మాస అరుణ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ బాలికల పాఠశాలలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బాలలు తమ హక్కులను తాము సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100,1930 సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు లక్ష్మణరావు, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సంధ్యా రాణి, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 'రెడ్యా'కు విశ్వబ్రాహ్మణుల మద్దతు

మరిపెడ, నవంబర్ 28: బీఆర్ఎస్ డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్‌కు విశ్వబ్రాహ్మణులు మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా నాయకుడు కంత్రోజు వెంకటాచారి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో విశ్వకర్మ భవన్ నిర్మాణం కోసం రెడ్యానాయక్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణులు కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో అనుమాల సుధాకరాచారి, కేసోజు భిక్షమచారి, తాడూరు బ్రహ్మచారి, రమేష్‌చారి, కురివి మధు, పుల్లయ్యాచారి, పర్వతం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఆశ్రమ విద్యార్థిని

కురవి, నవంబర్ 28: సీనియర్స్ కబడ్డీ బాలికల రాష్ట్ర స్థాయి పోటీలకు మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని బీ నందిని ఎంపికైనట్లు హెచ్ఎం డీఎస్ శర్మ తెలిపారు. మంగళవారం పాఠశాలలో నందినిని అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. డిసెంబర్ 5 నుంచి 7 వరకు నిజామాబాద్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. విద్యార్థిని అభ్యున్నతికి కృషి చేసిన పీడీ అనిల్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి పద్మ, ఉపాధ్యాయులు వెంకన్న, భద్రు, గోవర్ధన్, నాగమణి, ఏఎన్ఎం కల్పన పాల్గొన్నారు.



విద్యార్థిని నందినితో ఉపాధ్యాయులు

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు ఫూలే

**మా అసోసియేషన్ అధ్యక్షుడు ఉపేంద్రమ్**

మహబూబాబాద్, నవంబర్ 28: బడుగు, బలహీన వర్గాలకు జ్యోతిరావు ఫూలే అండగా నిలిచారని మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్(మా) అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రమ్ అన్నారు. మంగళవారం జ్యోతిరావు ఫూలే 133వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇల్లెందు రహదారి, ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఆయన విగ్రహానికి మా అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపేంద్రమ్ మాట్లాడుతూ.. అందరికీ చదువు ఎంతో అవసరమని సొంతంగా పాఠశాలలను స్థాపించి విద్యను బోధించి ప్రజల్లో చైతన్యం నింపారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, గణపురపు అంజయ్య, నల్లు సుధాకర్‌రెడ్డి, ఆకుల రాజు, కల్లెపు వీరారెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బోడ లక్ష్మణ్, తండా సదానందం, దర్శనం రామకృష్ణ, ఇనుగుర్తి సుధాకర్, సైదులురెడ్డి, గోవర్ధన్, ఉప్పలయ్య, పరందామయ్య, మందుల రఘు పాల్గొన్నారు.



మహబూబాబాద్ : పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపేంద్రమ్, సభ్యులు

### విద్యతోనే రుగ్మతలు పోతాయి..

మహబూబాబాద్ రూరల్ : విద్యతోనే సమాజంలో నెలకొన్న రుగ్మతలు తొలగిపోతాయని అమనగల్ జడ్పీ ఇన్‌చార్జి హెచ్‌ఎం దేశబోయిన వెంకన్న అన్నారు. మంగళవారం పాఠశాలలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల బాలికలు, పేదల కోసం పూలే మొదటిసారిగా పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. బాలల హక్కులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, శశిధర్, జనార్దన్, రమేష్, అరుణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.